

సిర్పూర్(టీ): బీఆర్ఎస్‌లో చేరిన హడ్కులీ, జక్కాపూర్ యువకులతో ఎమ్మెల్యే కోనప్ప



సిర్పూర్(టీ): లక్ష్మీపూర్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

# ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే గెలుపు



కాగజ్‌నగర్ : పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో ప్రచార ముగింపు సభలో మాట్లాడుతున్న అభ్యర్థి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

- **సిర్పూర్ అభ్యర్థి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**
- **ఈస్‌గాం నుంచి భారీ బైక్ ర్యాలీ**
- **మండలాల నుంచి తరలి వచ్చిన శ్రేణులు**
- **గులాబీమయమైన కాగజ్‌నగర్**
- **ముగిసిన ఎన్నికల ప్రచారం**

కాగజ్‌నగర్, నవంబర్ 28: రానున్న శాసనసభ ఎన్నికల్లో గెలువబోయేది కేసీఆర్ సర్కార్ అని సిర్పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కోనేరు కోనప్ప అన్నారు. కాగజ్‌నగర్ మండలంలోని ఈస్గం శివమల్లన్న ఆలయం సమీపం నుంచి పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా వరకు మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో ప్రచార ముగింపు సభలో ఆయన మాట్లాడారు. జనాలు లేక కిరాయి వాళ్లను తెచ్చుకుంటున్నారని, యువత ఉత్సాహం చూసి ముంగటోళ్లది తడిసిపోతుందన్నారు. ఈ ఉత్సాహం ఈ నెల 30 వరకు కొనసాగించి బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని, సిర్పూర్ మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలింపించాలని కోరారు. ఈ ర్యాలీలో జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, పట్టణ కౌన్సిలర్లు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

**• పట్టణమంతా గులాబీమయం..**

కాగజ్‌నగర్ పట్టణమంతా గులాబీ మయంగా మారిపోయింది. ఎన్నికల ప్రచారం ముగింపు ప్రచార ర్యాలీలో యువత పెద్ద ఎత్తున ద్విచక్ర వాహనాలతో పాల్గొని నినాదాలు చేశారు. ద్విచక్ర వాహనాల చప్పుల్లతో పాటు బీఆర్ఎస్ గెలుపు ఖాయమని నినాదించారు. పట్టణంలో ర్యాలీ సమయంలో ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు జరగకుండా కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**• బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి**

సిర్పూర్(టీ), నవంబర్ 28 : సిర్పూర్(టీ) నియోజకవర్గ ప్రజలందరికీ బీఆర్ఎస్ ప్రభుత్వమే శ్రీరామ రక్ష అని సిర్పూర్(టీ) అభ్యర్థి కోనేరు కోనప్ప అన్నారు. మంగళవారం మండలకేంద్రంతో పాటు లక్ష్మిపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సిర్పూర్ అభివృద్ధి సాధ్యమని, ఎమ్మెల్యేగా తనకు మరోసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, పలు అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు. అదే విధంగా మండలంలోని హుడ్కులీ, జక్కాపూర్ గ్రామానికి బీఎస్పీ నాయకులు కోనేరు కోనప్ప సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కీజర్‌హుస్సేన్, సుహేల్ అహ్మద్, యాదగిరి బ్రహ్మయ్య, తంగడిపల్లి సంతోష్, తోట మహేశ్, మొయిజ్ , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**• బైక్ ర్యాలీకి తరలిన నాయకులు**

దహెగాం, నవంబరు28 : కాగజ్‌నగర్‌లో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీకి వందల సంఖ్యలో బైక్‌లపై బీఎఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. కాగా వివిధ పార్టీలు కూడా వారి వారి పద్ధతుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

**• బెజ్జూర్ మండలం నుంచి**

బెజ్జూర్, నవంబర్ 28 : కాగజ్‌నగర్ పట్టణంలో మంగళవారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో బీఆర్ఎస్ తరపున నిర్వహించిన బైక్ ర్యాలీ సందర్భంగా మండల బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. మండల కేంద్రంతో పాటు కుకుడ, మర్తిడి, బారెగూడ, సోమిని, పాపన్ పేట, పోతెపల్లి తదితర గ్రామాల నుంచి బైకులతో కాగజ్‌నగర్ కు వెళ్లి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సిడం సకారాం, సింగిల్‌విండో చైర్మన్ కుర్సింగ ఓంప్రకాశ్, జడ్పీటీసీ పంద్రం పుష్పలత, కో–ఆప్షన్ సభ్యుడు బషారత్ ఖాన్ నాయకులు డోకె వెంకన్న, నాహెర్ అలీ, పుల్లూరి సతీశ్, కోండ్ర నరేందర్ గౌడ్, జాహిద్ హుస్సేన్, తంగడిపల్లి మహేశ్, జావీద్ అలీ, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బెజ్జూర్ : మండల కేంద్రం నుంచి కాగజ్‌నగర్‌కు బైక్ ర్యాలీగా తరలి వెళ్తున్న నాయకులు



దహెగాం : కాగజ్‌నగర్‌కు బైక్ ర్యాలీగా తరలి వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## ఘనంగా జ్యోతి బాపూలే వర్ధంతి

కౌటాల, నవంబర్ 28 : మహాత్మా జ్యోతి బాపూలే 133వ వర్ధంతిని మండల కేంద్రంలోని బస్టాండ్, ముత్తంపేట గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మాలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదె వసంత్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘం మండలాధ్యక్షుడు నికాడే గంగారాం జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం మహాత్మా జ్యోతి బాపూలే, సావిత్రి బాయి పూలేలు చేసిన సేవలను కొనియాడారు. ముత్తంపేటలో సర్పంచ్ ఆదె శ్రీనివాస్ జ్యోతి బాపులే విగ్రహానికి పూలలు వేసి నివాళులర్పించి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో నాందేవ్, జయరాం, రా ము, శంకర్, వేణు, బీంరావు, ముక్తేశ్వర్, పాండురంగ్, శ్రీకాంత్, శేఖర్, శంకర్ తదితరులు ఉన్నారు..



కౌటాల: పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వసంత్ రావు

## ఆగమాగం ఓటెస్తే రైతు బతుకు ఆగమే!

### 3గంటల కరెంట్‌కు పంట ఎట్లా పండుతది..



కాంగ్రెస్ ప్రభుత్వం మూడు గంటలు కరెంటు చాలు అంటే పంట ఎట్లా పండుతది. కాంగ్రెస్ పాలనలో ఇట్లనే ఉండే. అందుకే రైతులంతా అప్పుల పాలై ఆగం అయినం. ఏ పంటకు కూడా 3 గంటల కరెంటు చాలదు. అసలు భూమి తడవడానికే మూడు గంటలు పడుతది. అటువంటిది పంటలకు సరిపడా నీళ్లు కావాలంటే ఎట్ల సరిపోతది. రైతు గోస వ్యవసాయం చేసేటోడికే తెలుసు. మాటలు చెప్పేటోడికి ఏం ఎరుక వ్యవసాయం గురించి, పంటల గురించి. తెలంగాణ ప్రభుత్వం వచ్చినంక మాకు చక్కగా కోతలు లేని కరెంటు 24 గంటలు ఇస్తున్నారు. రైతులపై రాజకీయం చేసి పబ్బం గడుపుకోవాలనే కాంగ్రెస్‌కు సిగ్గుండాలె. మాయ మాటలొల్లకు మా రైతులమంతా ఓటుతో గుణపాఠం చెబుతాం. మళ్ల మాకు కేసీఆఆర్ సారే రావాలి.

**-చచన్ ప్రవీణ్, తాటిపల్లి, కౌటాల.**

### కాంగ్రెసోళ్లవి మోసపూరిత మాటలు



కాంగ్రెస్‌వన్ని మోసపూరిత మాటలు. గతంలో ఎన్నో ఏండ్లుగా పాలనలో ఉన్న కాంగ్రెస్ రైతుల కోసం చేసిందేమి లేదు. ఏ ఒక్క రోజు రైతుల కష్టాలను పట్టించుకున్న పాపాన పోలేదు. అటువంటిది తెలివి తక్కువ పనులు చేసి ఇప్పుడు కేసీఆర్ సారు ఇచ్చే 24 గంటల కరెంటు వద్దని, మూడు గంటలు చాలని చెప్పుడు సిగ్గు చేటు. గతంలో కూడా అన్ని మోసపూరిత మాటలు, మాయమాటలు చెప్పింద్రు కాంగ్రెస్ వాళ్లు. మళ్ల గట్లనే మాయ మాటలు చెప్పి ఓట్లు అడిగేందుకు వస్తున్నారు. ఇప్పుడు వాళ్ల మాటలు ఎవరు నమ్మరు. రైతులను అన్ని విధాలా ఆదుకుంటున్నది తెలంగాణ ప్రభుత్వం. పంటలకు ఎప్పుడు పడితే అప్పుడు నీళ్లు పెట్టుకునేందుకు 24గంటల కరెంటు ఇస్తున్నారు. రైతుల కోసం ఇంత మంచిగా చేస్తున్న కేసీఆర్ సారే మళ్ల గెలవాలి, మా రైతులకు అండగా ఉండాలి. కాంగ్రెసోళ్ల మాటలు నమ్మి మోస పోము. మేమంతా బీఆర్ఎస్‌కే ఓటెస్తం.

**- బోయర్ ప్రభాకర్, తాటిపల్లి, కౌటాల.**

### 24 గంటలు కరెంటు ఉంటే కాంగ్రెసోళ్లకు ఏం బాధ..



రైతులు పంటలు పండించుకునేందుకు కేసీఆర్ సారు 24 గంటలు కరెంటు ఇస్తుండు. 24 గంటల ఉచిత కరెంటు ఇస్తే కాంగ్రెసోల్లకు ఏం బాధ అయితంది. పాలనలో ఉన్నప్పుడు మమ్మలను ఏ ఒక్క రోజు ఆదుకోలేదు. ఇప్పుడు కేసీఆర్ సారు సక్కగా వ్యవసాయానికి ఎప్పటికి కరెంటు ఇస్తే మాకు పంటలు మంచిగా పండుతున్నాయి. దీంతో గతంలో మేము అప్పుల్లో ఉన్నోళ్లం ఇప్పుడు అప్పుల బాధలు తీరి సక్కగా ఉన్నాం. మా సారు మా కోసం నిరంతరం కరెంటు ఇస్తుండు. కాంగ్రెస్ వాళ్లు మాటలు చెప్పి మా కోసం చేసిందేమి లేదు. వాళ్లు చేయరు, ఇంకొక్కరిని చేయనియ్యరు. ఇదేం దోకాబాజీ పనులు. మా కోసం నిరంతరం కరెండు ఇస్తున్న కేసీఆర్ సారుకే మా మద్ధతు ఇస్తాం.

**- నౌగడే మోహన్, బండలేటి, కౌటాల..**

### కాంగ్రెసోళ్లు మోసగాళ్లు..



కాంగ్రెస్ వాళ్లు మోసగాళ్లు. మాకు ఇన్ని ఏండ్ల నుంచి ఏం చేశారు. కేసీఆర్ సారు వచ్చినంక మాకు రాత్రిళ్లు పంట చేనులకు పోయే కష్ట తప్పింది. మాకు నచ్చినప్పుడు, పంటలకు అవసరమున్నప్పుడు నీళ్లు పెట్టుకుంటున్నాం. తెలంగాణ సర్కార్ 24గంటలు కరెంట్ ఇస్తుంది. గతంలో రాత్రిపూట చేనుకాడికి పోయి కరెంట్‌షాక్‌తో రైతులు చనిపోయిన ఘటనలను మర్చిపోలేం. కేసీఆర్ పాలనలో 24గంటల సక్కటి కరెంట్‌తో పంటలు కూడా రెట్టింపు దిగుబడి వస్తుంది. కాంగ్రెస్ వాళ్లు మూడు గంటలు కరెంటు చాలు అంటే ఎట్ల చాలుతది. భూమి ఎట్ల తడుస్తది, పంటలకు నీళ్లు ఎట్ల సరిపోతాయి. కనీసం పంటలకు ఎప్పుడు నీళ్లు పెట్టాలో, పంటలు ఎలా పండుతాయో వాళ్లకు తెలియదు. మేము కష్టపడి పండిస్తే తినుడు తప్ప మా రైతుల కష్టాలు ఏం తెలియదు వాళ్లకు. ఎద్దేవుసం తెల్వనోడు కూడా ఇయ్యాళ్ల రైతుల గురించి కాంగ్రెసోళ్లు అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. మా కష్టాలు తెలిసిన వ్యక్తి, నాయకుడు ఒక్కడే కేసీఆర్ సార్. మళ్ల కేసీఆర్ సారునే గెలిపించుకుంటం.

**- చౌదరి ధర్మారావు, మొగడ్‌దగడ్, కౌటాల.**